15th February 2026

The Manager,
BSE Limited,
Floor 25, Pheroze Jeejeebhoy Towers,
Dalal Street,
Mumbai - 400 001.
Ph. No. 022- 22721233 / 22721234
Fax No. 022-22723121 / 22721072

The Manager,
Listing Department,
National Stock Exchange of India Limited ,
Exchange Plaza, Bandra-Kurla Complex,
Bandra (E), Mumbai – 400 051.
Ph. No.022- 26598100 / 26598101
Fax No. 022-26598237 / 26598238

**Codes**: BSE Scrip code 500215, Co. code 1311
NSE Symbol SUNDROP, Series EQ-Rolling Settlement

Dear Sir/Madam,

**Sub: Advertisement republished in Telugu Newspaper – Disclosure under Regulations 30, 33 and 47 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, read with amendments therein as notified from time to time ("the Listing Regulations").**

In continuation to our earlier letter dated February 14, 2026, and pursuant to the Listing Regulations, please find enclosed copy of advertisement republished in the Telugu newspaper as mentioned herein below on Sunday, 15th February 2026, containing Unaudited Financial Results (Standalone and Consolidated) for the quarter and nine months ended on December 31, 2025, as recommended by the Audit Committee and approved by the Board of Directors of the Company at their meeting held on Thursday, 12th February 2026:

1) Telugu Prabha – Telugu Newspaper

The above information is also available on the website of the Company www.sundropbrands.com

This is for your information and records.

Thanking you,

Yours faithfully,
**For Sundrop Brands Limited ("the Company")**
*(formerly known as Agro Tech Foods Limited)*

KAVITA Digitally signed by KAVITA Date: 2026.02.15 15:52:56 +05'30'

Kavita
Company Secretary & Compliance Officer
Membership No.: A-27174
Encl: a/a

# దైవ దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం

**కల్వర్టును ఢీకొన్న కారు**

**ముగ్గురు మృతి, పలువురికి గాయాలు**



కల్వకుర్తి, ఫిబ్రవరి 14 (తెలుగు ప్రభ): కర్ణాటక నుంచి శ్రీశైలం దైవ దర్శనానికి వెళ్తున్న యాత్రికుల వాహనం కల్వకుర్తి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటక రాష్ట్రం విజయపురి జిల్లా కలకేరి మండలం తాళికోట ప్రాంతం నుంచి రెండు క్రూసర్ వాహనాల్లో దాదాపు 20 మంది భక్తులు శ్రీశైలం యాత్రకు బయలుదేరారు. శనివారం తెల్లవారుజామున సుమారు 2:30 గంటల సమయంలో జడ్చర్ల–కోదాడ 167 జాతీయ రహదారిపై ఊర్కొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామ శివారులో ఒక క్రూసర్ అతి వేగంతో కల్వర్టుకు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాంరెడ్డి (50), ఆయన భార్య మేఘన రెడ్డి (45), మహాదేవి (65) అక్కడికక్కడే మృతి చెందారు. ఒకే కుటుంబానికి చెందిన భార్యాభర్తలు ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. మరో రెండు గంటల్లో శ్రీశైలం చేరుకునే సమయంలోనే ఈ విషాదం చోటుచేసుకోవడం బాధాకరమని బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యం, అతి వేగమే కారణమని అనుమానిస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతోనే వాహనం అదుపుతప్పి కల్వర్టుకు ఢీకొట్టినట్లు తెలుస్తోంది. తీవ్రంగా గాయపడిన వారిని వెల్దండలోని యెన్నం ఆసుపత్రికి, మరికొందరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉంచారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఊర్కొండ ఎస్ఐ కృష్ణదేవా తెలిపారు.

# ఇటుక బట్టీలో కార్మికుల నిర్బంధం

**పెద్దపల్లిలో అమానుష ఘటన**

**బట్టీ యజమానులపై ఛత్తీస్‌గఢ్‌లో బంధువుల ఫిర్యాదు**

**కార్మిక శాఖ అధికారుల విచారణతో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన**



పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 14 (తెలుగుప్రభ): ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఇటుక బట్టీల కార్మికులను పెద్దపల్లి జిల్లా గౌరెడ్డి పేటలో ఉన్న ఎంఎస్‌బీ, వీబీసీ ఇటుక బట్టిల్లో నిర్బంధించి అమానుషంగా వ్యవహరిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితుల బంధువులు ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్పూర్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో శనివారం కార్మిక, రెవెన్యూ, పోలీస్ శాఖల సంయుక్త బృందం విచారణ చేపట్టింది. బాధితుల ఫిర్యాదు ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్పూర్, జాంజగీర్‌చాంపా, కొర్బా జిల్లాలకు చెందిన చందరామ్ లాస్కర్ కుటుంబంతో పాటు మరికొన్ని కుటుంబాలు ఉపాధి కోసం పెద్దపల్లి వచ్చారు. గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన ఇటుక బట్టి నిర్వాహకుడు మహేశ్ (ఎంఎస్‌బీ మార్కా) ప్రతి వెయ్యి ఇటుకలకు రూ.80 కూలీ, ప్రతి జంటకు రూ.30వేలు ముందస్తు చెల్లింపు, భోజనం, ఇతర ఖర్చులు ఇస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అయితే అక్కడికి చేరుకున్న తర్వాత ఎటువంటి ముందస్తు చెల్లింపులు ఇవ్వకపోవడంతో పాటు కూలీ కూడా చెల్లించడం లేదని కార్మికులు ఆరోపించారు. భోజనం, మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కొంతమంది కుటుంబాలను బట్టిల్లోనే నిర్బంధించి బయటకు వెళ్లనీయడం లేదని ఆరోపించారు.

**మహిళా కార్మికులపై వేధింపులు**

బాధితుల వాంగ్మూలం ప్రకారం.. అనారోగ్యం వచ్చినా చికిత్స చేయించకపోవడం, బంధువులతో మాట్లాడనీయకపోవడం వంటి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. మహిళా కార్మికుల పరిస్థితి మరింత దారుణంగా ఉందని, మార్కెట్‌కు వెళ్లినప్పుడు సిబ్బంది వెంట వెళ్లడం, రాత్రిపూట పారిపోకుండా కాపలా కాయడం జరుగుతోందని ఆరోపించారు. మరుగుదొడ్డి సదుపాయం లేకపోవడం, అసభ్య వ్యాఖ్యలు చేయడం, పని చేయనప్పుడు దాడులు చేయడం వంటి ఆరోపణలు కూడా చేశారు. కార్మికుల్లో ఒకరైన రమేశ్ తన అన్న ముకేశ్‌కు రహస్యంగా ఫోన్ చేసి పరిస్థితి వివరించడంతో ఈ విషయం బయటపడింది. అనంతరం కుటుంబ సభ్యులు లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆశ్రయించారు. బాధితులు నిర్బంధిత కార్మికులను పూర్తిగా విడుదల చేయించి, బకాయి కూలీతో పాటు ప్రయాణ ఖర్చులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై రెండు రాష్ట్రాల కార్మిక శాఖలు, పోలీసు విభాగాలు దర్యాప్తు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు.

**విచారణ జరిపి బకాయిలు ఇప్పించాం**

ఈ ఘటనపై పెద్దపల్లి జిల్లా కార్మిక శాఖ అధికారి హేమలత మాట్లాడుతూ, బాధిత కుటుంబాల నుంచి ఫిర్యాదు అందడంతో కార్మిక, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు బట్టి వద్దకు వెళ్లి విచారణ జరిపినట్లు తెలిపారు. ఒప్పందం ప్రకారం ఎంత చెల్లించాలి, ఎంత చెల్లించారనే అంశాలను పరిశీలించి రావాల్సిన డబ్బులను ఇప్పించామని చెప్పారు. 21 మందిలో కొంతమందిని వారి స్వగ్రామాలకు పంపించామని వెల్లడించారు. అయితే మొత్తం ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# వేములవాడలో మహాశివరాత్రి వేడుకలు ప్రారంభం



**(మొదటి పేజీ తరువాయి)**

తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు టీటీడీ తరపున డిప్యూటీ ఈవో లోకనాథం ఆధ్వర్యంలో అధికారుల బృందం స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించింది. ఆలయ ఈవో రమాదేవి, అర్చకులు వారికి స్వాగతం పలికారు. మేళతాళాల మధ్య స్వామివారికి పట్టువస్త్రాలు అర్పించారు. రెండో రోజు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం తరఫున మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 6:30 గంటలకు మహా లింగార్చన, రాత్రి 11:30 గంటలకు లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించనున్నారు. జాతర సందర్భంగా భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

**ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి : సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు**

వేములవాడలోని వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ కేఎస్ శ్రీనివాసరాజు ఆదేశించారు. శనివారం ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్‌తో కలిసి ఆలయ విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆర్అండ్‌బీ, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. రాజన్న ప్రధాన ఆలయ విస్తరణతోపాటు అభివృద్ధి పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైతే పనివారి సంఖ్యను మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎదురయ్యే ఇబ్బందులను సమన్వయంతో పరిష్కరించి, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ప్రస్తుత గోశాలలో ఉన్న కోడెల సంఖ్య, వాటి సంరక్షణ లాంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే రాజన్న ఆలయ విస్తరణ పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ అభివృద్ధి పనులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అంతకు ముందు వేములవాడ భీమేశ్వర స్వామిని శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. పూజల అనంతరం ప్రసాదం అందజేసి, శేష వస్త్రంతో సత్కరించారు. అలాగే వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం వరకు భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను శ్రీనివాసరాజు, కలెక్టర్ ప్రారంభించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు, ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేశ్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణలో పారదర్శకత

**పశ్చిమ బెంగాల్ అధికారులకు ఈసీ కఠిన ఆదేశాలు**




న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (తెలుగుప్రభ): పశ్చిమ బెంగాల్‌లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని జిల్లా ఎన్నికల అధికారులకు (డీఈవో) సవరణ ప్రక్రియలో సేకరించిన పత్రాలను నిశితంగా పరిశీలించాలని ఆదేశించింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన పత్రాలు మాత్రమే అప్‌లోడ్ చేయబడుతున్నాయని అధికారులు నిర్ధారించుకోవాలి. ఫిబ్రవరి 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు, విచారణ దశలో ప్రజలు సమర్పించిన అన్ని పత్రాలను జిల్లా ఎన్నికల అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించాలని స్పష్టం చేసింది. పరిశీలన తర్వాత ఏదైనా అక్రమ లేదా అనధికారిక పత్రాలు అప్‌లోడ్ అయినట్లు తేలితే, అందుకు ఆయా జిల్లాల ఎన్నికల అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ క్రమంలో, ప్రధాన ఎన్నికల కమిషనర్ అధ్యక్షతన ఎన్నికల సంఘం పూర్తి స్థాయి బృందం, పశ్చిమ బెంగాల్ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో), జిల్లా ఎన్నికల అధికారులు మరియు ప్రత్యేక పరిశీలకులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సర్ ప్రక్రియను సమీక్షించింది. పశ్చిమ బెంగాల్‌లోని పలు ప్రాంతాల్లో ఓటరు జాబితాలో సవరణల కోసం సరికాని పత్రాలను అప్‌లోడ్ చేస్తున్నట్లు నివేదికలు రావడంతో, ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ సవరణ ప్రక్రియ చట్టబద్ధంగా, పారదర్శకంగా జరగాలని, అర్హులైన ఓటరు ఎవరూ తొలగించబడకూడదని సంఘం స్పష్టం చేసింది.

# మతాన్ని రెచ్చగొట్టి ఓట్లు రాబట్టిన బీజేపీ

**బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాలు**

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తెలుగుప్రభ) : కరీంనగర్‌లో మతం పేరిట కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం చేశారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'బండి సంజయ్ కేంద్ర మంత్రివా? లేక కరీంనగర్ కార్పొరేషన్ మంత్రివా? అర్థం కావడం లేదు' అని పేర్కొన్నారు. కరీంనగర్‌కు తాను చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పకుండా మతాన్ని రెచ్చగొట్టి ఓట్లు సంపాదించారని ఆరోపించారు. బీజేపీ ఎన్ని ప్రగల్భాలు పలికినా, ప్రజలు స్పష్టమైన మెజారిటీ ఇవ్వలేదని, సింగిల్ లార్జెస్ట్ పార్టీగానే నిలిచిందన్నారు. రాజకీయాల్లో ఎన్నికల ముందు, తర్వాత పొత్తులు సహజమని, స్థానిక పరిస్థితుల ప్రకారం నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. 'ఎంఐఎంతో మాకు ఎలాంటి పొత్తు పెట్టుకోలేదు.. పెట్టుకోబోం.. అవగాహన మాత్రమే ఉంటుంది. వారు పోటీ చేసిన చోట కాంగ్రెస్ అభ్యర్థులు పోరాడి ఓడిపోయారు' అని స్పష్టం చేశారు. 'నువ్వు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివి. అలాంటి పదవిలో ఉండి శాంతిభద్రతలకు భంగం కలిగేలా మాట్లాడటం తగదు' అని విమర్శించారు. కరీంనగర్, నిజామాబాద్‌లో బీఆర్ఎస్ ఎందుకు బలంగా ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. సిరిసిల్లలో ప్రచారం చేసిన కేటీఆర్ కరీంనగర్‌కు ఎందుకు రాలేదని నిలదీశారు. బీజేపీ ఉత్తర తెలంగాణలో బలంగా ఉన్నామని చెప్పుకుంటూ కూడా ఎందుకు ఓడిపోయిందని, బీఆర్ఎస్ సహకారం ఉన్నా సీట్లు రాలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్‌తో కుమ్మక్కు ఆరోపణలు చేయడం దారుణమన్నారు. మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్‌కు ఎక్కువ సీట్లు వచ్చాయని కేటీఆర్ చెప్పుకోవడం సిగ్గుచేటని దయాకర్ అన్నారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గెలుపు లేదని, 118 మున్సిపాలిటీల్లో కేవలం 14 సాధిస్తే అది విజయం కాదని వ్యాఖ్యానించారు.

# ఈ విజయం.. ప్రజా విశ్వాసానికి నిదర్శనం : రేఖ



హైదరాబాద్, ఫిబ్రవరి 14 (తెలుగుప్రభ) : నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ఘన విజయం ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలిచిందని పీసీసీ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డాక్టర్ రేఖబోయలపల్లి పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో కేడర్‌ను సమన్వయం చేసి, బూత్ నుంచి నగర స్థాయి వరకూ సమగ్ర వ్యూహంతో ఎన్నికలను ముందుండి నడిపించిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నాయకత్వం ఫలితంగానే ఈ విజయాన్ని సాధించామని తెలిపారు. రేవంత్ సర్కార్ తీసుకొచ్చిన మార్పు క్షేత్రస్థాయిలో కనిపిస్తోందన్నారు. నిజామాబాద్‌లో కాంగ్రెస్ సింహాసనం అధిరోహించడం యాదృచ్ఛికం కాదని, ఇది ప్రజా సంకల్పానికి ప్రతీక అని అన్నారు.


## COVANCE SOFTSOL LIMITED

CIN: L62011TS2023PLC175979
Regd Office : Plot No. 4, Software Units Layout, Madhapur, Hyderabad-500 081, India
Email: cs@covance.ai | Website: www.covance.ai | Tel. No.: +91 40 42568500

**31 డిసెంబర్, 2025 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు ఆడిట్ కాని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు**

( రూ. లక్షలలో ఇపిఎస్ మినహాయించి)

| క్ర. సం | వివరములు | స్టాండ్అలోన్ | | | | | | కన్సాలిడేటెడ్ | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సం॥ | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సం॥ |
| | | 31.12.2025 ఆడిట్ చేయనివి | 30.09.2025 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.12.2025 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.03.2025 ఆడిట్ చేసినవి | 31.12.2025 ఆడిట్ చేయనివి | 30.09.2025 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.12.2025 ఆడిట్ చేయనివి | 31.12.2024 ఆడిట్ చేయనివి | 31.03.2025 ఆడిట్ చేసినవి |
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 2,071.03 | 1,722.09 | 1,195.03 | 5,533.25 | 1,911.71 | 2,836.65 | 3,682.57 | 3,317.08 | 3,409.61 | 10,327.42 | 7,750.59 | 10,169.61 |
| 2. | ప్రస్తుత కాలమునకు నికర లాభం (పన్ను, మినహాయింపుదగిన మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 1,216.77 | 987.68 | 688.67 | 3,297.92 | 862.94 | 1,299.50 | 1,545.42 | 979.01 | 265.72 | 3,567.45 | 1,619.03 | 1,643.79 |
| 3. | ప్రస్తుత కాలమునకు నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపుదగిన మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) | 1,216.77 | 987.68 | 688.67 | 3,297.92 | 862.94 | 1,299.50 | 1,545.42 | 979.01 | 265.72 | 3,567.45 | 1,619.03 | 1,643.79 |
| 4. | ప్రస్తుత కాలమునకు నికర లాభం పన్ను తరువాత (మినహాయింపుదగిన మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత) | 932.67 | 776.91 | 516.50 | 2,537.85 | 647.20 | 1,025.29 | 1,261.32 | 768.24 | 93.55 | 2,807.38 | 1,403.29 | 1,211.78 |
| 5. | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (లాభం పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | 930.23 | 887.95 | 572.28 | 2,644.11 | 890.16 | 3,622.15 | 1,498.49 | 2,456.87 | 603.61 | 6,369.92 | 2,543.45 | 1,776.52 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం (ఒక్కొక్కటి ముఖ విలువ రూ. 10/- చొప్పున) | 2,214.55 | 2,214.55 | 1,477.36 | 2,214.55 | 1,477.36 | 1,477.36 | 2,214.55 | 2,214.55 | 1,477.36 | 2,214.55 | 1,477.36 | 1,477.36 |
| 7. | రిజర్వులు (రీవాల్యూవేషన్ రిజర్వులు మినహా) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు | | | | | | 6,165.28 | | | - | | | 7,646.33 |
| 8. | ప్రతి వాటా ఆర్జనలు (రూ.10/- ఒక్కొక్కటి) – రెండునూ – బేసిక్ మరియు డైల్యూటెడ్ | 4.21 | 3.91 | 2.63 | 14.52 | 3.30 | 5.22 | 5.70 | 3.86 | 0.48 | 16.07 | 7.15 | 6.17 |

**గమనికలు:**

1. పైన తెల్పిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సెబీ (ఎల్ఒడిఆర్), రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్ యొక్క దాఖలు చేయడమైనది. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజి వెబ్‌సైట్ www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.covance.ai వద్ద కూడా లభించును.
2. పైన తెల్పిన ఆడిట్ కాని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను బోర్డు యొక్క ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2026న జరిగిన వారి బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
3. పైన తెల్పిన స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క పూర్తి యాజమాన్య సబ్సిడరీ అయిన "సాఫ్ట్‌సోల్ రిసోర్సెస్, ఇన్‌కార్పొరేషన్, యుఎస్ఎ ఫలితాలతో కలిసి ఉన్నవి.
4. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 230 నుండి 232 క్రింద పూర్తి సబ్సిడరీ యాజమాన్య కంపెనీగా కోవెన్స్ సాఫ్ట్‌సోల్ లిమిటెడ్ ("కంపెనీ") లోనికి సాఫ్ట్‌సోల్ లిమిటెడ్ యొక్క ఐటి / ఐటిఇఎస్ వ్యాపారం విడగొట్టి 14 ఆగస్టు, 2023 నాటి సాఫ్ట్‌సోల్ ఇండియా లిమిటెడ్ ఒక బోర్డు ద్వారా పథకం ఆమోదించడమైనది. సదరు పథకం 1 ఏప్రిల్, 2023న నియమించిన, 26 సెప్టెంబర్ 2024 నుండి విడగొట్టబడిన మరియు గౌరవనీయ జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్ఎస్ఎల్‌టి) ద్వారా సదరు పథకము ఆమోదించినారు. తదనుగుణంగా కంపెనీ వారు పథకం అనుసరించి ఆర్థిక స్టేట్‌మెంట్లను ఐటి / ఐటిఇఎస్ వ్యాపార బదిలీని రికార్డు చేసినారు.
5. 30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసికపు ముగింపు సమయంలో వాటా బదిలీ హక్కులు కేటాయించుట అనుసరించి మూలధనం జారీ చేసిన వాటిలో ఒక్కొక్క షేరు ఆదాయమును (బేసిక్ మరియు డైల్యూటెడ్) 30 సెప్టెంబర్, 2025 నాటి త్రైమాసికపు ముగింపులో ప్రభావితమగునట్లు చూపించినారు. తదుపరి ఇండ్ ఎఎస్-33 ప్రకారం పైన తెల్పిన షేర్ల జారీకి సంబంధించి ఒక్కొక్క షేరుకు ఇంతకుపూర్వం పోల్చినట్లయితే బేసిక్ మరియు డైల్యూటెడ్‌లో ఒక్కొక్క షేరుకు బోనస్ కలపడమైనది. తదుపరిగా ఒకటవ మరియు పూర్వపు త్రైమాసికంలో ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి కేటాయింపు తేదీ వరకు బోనస్‌ను సగటు సంఖ్య ప్రకారం షేర్లను కట్టుబడి చేసినారు.
6. ఇంతకుపూర్వం సమయంలో ప్రస్తుత వర్గీకరణను ఖరారు చేయుటకు అవసరమైన అంకెలను రీగ్రూప్ చేయడమైనది.

ఫలితములను వీక్షించుటకు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

Date : 14.02.2026
Place : Hyderabad

By Order of the Board
For Covance Softsol Limited
Sd/-
Aravind Kumar Madala
Director



## SUNDROP BRANDS LIMITED

(Formerly known as Agro Tech Foods Limited)

Regd. Office : 31, Sarojini Devi Road, Secunderabad - 500 003, Telangana
CIN : L15142TG1986PLC006957, Ph: 040-66650240 Fax: 040-27800947

**31 డిసెంబర్ 2025 తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క సారాంశము**

(₹ కోట్లలో)

| క్ర సం. | వివరములు | స్టాండ్అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | ముగిసిన త్రైమాసికం | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరం | ముగిసిన త్రైమాసికం | | ముగిసిన తొమ్మిది నెలలు | | ముగిసిన సంవత్సరం |
| | | 31-12-2025 ఆడిట్ చేయనివి | 31-12-2024 ఆడిట్ చేయనివి | 31-12-2025 ఆడిట్ చేయనివి | 31-12-2024 ఆడిట్ చేయనివి | 31-03-2025 ఆడిట్ చేసినవి | 31-12-2025 ఆడిట్ చేయనివి | 31-12-2024 ఆడిట్ చేయనివి | 31-12-2025 ఆడిట్ చేయనివి | 31-12-2024 ఆడిట్ చేయనివి | 31-03-2025 ఆడిట్ చేసినవి |
| 1 | మొత్తం ఆదాయం | 232.78 | 208.35 | 663.00 | 594.93 | 794.79 | 407.94 | 208.67 | 1,164.84 | 595.71 | 901.19 |
| 2 | నికర లాభం / (నష్టం) కాలానికి పన్ను మరియు మినహాయింపదగిన ఐటంలకు ముందు | 8.00 | 8.22 | 16.27 | 8.45 | 0.83 | 12.18 | 9.01 | 13.95 | 9.50 | 1.13 |
| 3 | నికర లాభం / (నష్టం) కాలానికి పన్నుకు ముందు మరియు మినహాయింపదగిన ఐటంల తరువాత | 8.00 | 4.44 | 16.27 | 4.67 | (145.92) | 12.18 | 5.23 | 13.95 | 5.72 | (145.62) |
| 4 | నికర లాభం / (నష్టం) కాలానికి పన్ను మరియు మినహాయింపదగిన ఐటంల తరువాత | 5.98 | 3.13 | 12.12 | 3.25 | (110.72) | 8.06 | 3.91 | 10.28 | 4.16 | (109.89) |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం లాభం / (నష్టం) కాలానికి (పన్ను తర్వాత కాలానికి లాభం/(నష్టం) మరియు పన్ను తర్వాత ఇతర సమగ్ర ఆదాయము కలిగి ఉన్నవి) | 5.98 | 3.13 | 12.12 | 3.25 | (110.94) | 8.14 | 4.24 | 10.65 | 3.41 | (111.05) |
| 6 | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ప్రతి వాటా ముఖ విలువ ₹10/-) | 37.70 | 24.37 | 37.70 | 24.37 | 37.70 | 37.70 | 24.37 | 37.70 | 24.37 | 37.70 |
| 7 | ప్రతి వాటా ఆర్జనలు (ఒక్కొక్కటి ₹10/- చొప్పున) | | | | | | | | | | |
| | బేసిక్ (₹) | 1.58 | 1.29 | 3.22 | 1.33 | (42.03) | 2.13 | 1.61 | 2.73 | 1.71 | (41.72) |
| | డైల్యూటెడ్ (₹) | 1.58 | 1.29 | 3.22 | 1.33 | (42.03) | 2.13 | 1.61 | 2.73 | 1.71 | (41.72) |

సూచన :

1. పైన తెలిపిన వివరాలు సెక్యూరిటీస్ మరియు ఎక్స్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్స్ 30 & 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లతో సమర్పించిన ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలానికి ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు www.nseindia.com, www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.sundropbrands.com లో అందుబాటులో ఉన్నవి.ఈ ఫలితాలు దిగువనీయబడిన QR కోడ్ స్కాన్ చేయడం ద్వారా కూడా చూడవచ్చును.

తేది : ఫిబ్రవరి 12, 2026
ప్రదేశం : ముంబై

Visit our website at: www.sundropbrands.com

సం/-
గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్
నితీష్ బజాజ్
డిన్ : 10835891